ఎస్.రాయవరం తహశీల్దార్‌గా విజయ్ కుమార్

విశాలాంధ్ర - యస్.రాయవరం : ఎస్ రాయవరం తహసిల్దార్‌గా విజయకుమార్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల ముందు పనిచేసిన ఈయన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అవడం జరిగింది అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదంలో భాగంగా ఎన్నికల కమిషన్ గతంలో పని చేసిన వారు ఆయా స్థానాల్లో మరల చేరాలని సూచించారు. దీంతో అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈయన బాధ్యతలు స్వీకరించారు. సిబ్బందిని పరిచయం చేసుకొని మండలంలోని సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుమార్ స్వామి, ఆర్ఐ వినయ్ మండల సర్వేయర్ త్రిమూర్తి, వీఆర్వోలు నూకరాజు, జోగారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

కోనవానిపాలెం గ్రామంలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధి కోనవానిపాలెం గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మురుగు కాలువలు చెత్తాచెదారం తొలగించడం జరిగింది అదేవిధంగా మంచినీరు ట్యాంకులను శుభ్రపరిచి నీరును ప్రజలకు అందే విధంగా కొరునేషన్ చేశారు. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ పి.అప్పలరాజు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు బానిసలు అయితే విద్యార్థి భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. కన్న తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా విద్యార్థులు విద్యలోనూ, ఆటల్లోనూ రాణించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని తాండవ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.

లారీ బోల్తా...తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో లారీ బోల్తా పడిన సంఘటన శుక్ర వారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మునగపాక నుంచి అనకా పల్లి వస్తున్న లారీ మార్గ మధ్యలో గంగాదేవి పేట కూడలి సమీపంలో రోడ్డు హెచ్ దిగడంతో ఒక్కసారిగా ఒరిగిపోయి బోల్తా పడింది. పోలీసులు, స్థానికులు సహాయంతో క్యాబిన్ లో చిక్కుకున్న డ్రైవర్ను అతి కష్టంపై బయటకు తీశారు. డ్రైవర్, క్లీనర్ కు స్వల్ప గాయాలయ్యాయి. ఇటువంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గాజుల అలంకరణలో సర్వ సౌభాగ్య దాయినిగా దర్శనమిచ్చిన వర మహాలక్ష్మి

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా చిట్టూరి మెట్రో నందు వేంచేసియున్న శ్రీ వైకుంఠ నారాయణ సహిత శ్రీ వరమహాలక్ష్మి అమ్మవారు గాజుల అలంకరణలో శోభాయమానంగా సర్వ సౌభాగ్యదాయినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కుంకుమ పూజలు, సౌందర్యలహరి పారాయణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - మాడుగుల : మాడుగుల మండలం ఆవురువాడ పంచాయతీలో పెదశారాడ గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిజన సంఘం జండా ఎగరవేసి నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్లో చేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు కె.భవాని మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఆదివాసి గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్డ్ లో చేర్చడమే నిజమైన ఆదివాసీ దినోత్సవమని అన్నారు కూటమి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదశగా చర్యలు చేపాట్టాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 320 ఆదివాసి గిరిజన గ్రామాలను ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని డిమాండ్ చేసారు షేడ్యూల్డ్ ఎరియా లో కలప నందున ఇక్కడ నివసిస్తున్న ఆదివాసీల భూములు అడవులకు రక్షణ లేదన్నారు. గిరిజనేతర పెత్తందారులు మైనింగ్ మాఫియా మధ్య ఆదివాసీలు నలిగి పోతున్నారని తెలిపారు. ఐటీడీఏ అభివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు స్కీములు నిధులు అందక ఆదివాసి గ్రామాలు విద్య వైద్యం ఉపాధి మరియు మంచినీరు రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలను ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసీల హక్కుల కోసం సమస్యల పరిష్కారం చేయాలని అప్పుడే నాన్ షెడ్యూల్ ఆదివాసిలకు నిజమైన ఆదివాసీ దినోత్సవమని తెలిపారు దినికి గిరిజనులంతా కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు, ఆదివాసీలపై హక్కులపై దాడులు జరుగుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడు తిప్పుకొట్టేందుకు ఆదివాసీలు ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంపరంగి శ్రీను, చెదల మల్లిబాబు, అంపరంగి సురేష్, భీమేసులమ్మ, జనుమూరి ఈశ్వరరావు, గ్రామ పెద్దలు గిరిజనులు పాల్గొన్నారు.

మహేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - అనకాపల్లి : ప్రముఖ సినీనటుడు ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి పట్టణ మహేష్ బాబు ఫాన్స్ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణ థియేటర్లో పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం చేసారు. పట్టణ అధ్యక్షుడు పీలా రాజేష్, బొచ్చు శ్రీనివాసరావు, కాండ్రేగుల శ్రీను,ఆళ్ల మాధవరావు, సాయి ఆధ్వర్యంలో థియేటర్ అధినేత కొణతాల రామలింగ స్వామి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే మహేష్ బాబు ఫ్యాన్స్ టీం ఆధ్వర్యంలో పుట్టిన రోజు కేక్ కట్ చేసి అభిమానులకి పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో దొడ్డి అప్పారావు, పూడి రాజు,లొవరాజు,సతీష్,శివ, షరీఫ్, గణేష్,రాజు, కుమార్,రెడీ,సాయి ప్రసాద్, రాజునాని, మోహన్, సాయి, శివ,నవీన్,ప్రిన్స్ నాని, నాని ఉపేంద్ర తదితరులు పాల్గొని భారీఎత్తున బాణా సంచా కాల్చి వేడుకలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు పి.చందు ప్రత్యేక అతిది గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ..సినిమా ఇండస్ట్రీ లో వివాదాలకు దూరంగా, అందరూ అభిమానించే హీరో గా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న హీరో గా మహేష్ బాబు నిలిచారని..అలాగే వేలాదిమంది చిన్న పిల్లలకు కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో తన సొంత నిది తో గుండె ఆపరేషన్ లు చేస్తున్న ఒకే ఒక్క హీరో మహేష్ ఒక్కరే అని వక్తలు కొనియాడారు. వారసత్వ హీరోగా ఇండస్ట్రీకి వచ్చినా...తనకు తానుగా ఇండస్ట్రీలో సొంత మార్కెట్ నీ ఏర్పాటు చేసుకొని కోట్లాదిమంది అభిమా నులకి అభిమాన హీరో అయ్యారు అని ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు చందు అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పీలా శ్యామ్ గణేష్, భీసెట్టీ జగన్, దాడి ఈశ్వరరావులకు అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముకుందపురంలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - మాడుగుల : మండలంలోని ముకుందపురం గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వాసుదేవరావు వరిలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించుటకు అనుసరించాల్సిన మేలైన సాగు పద్దతులను పాటించాల్సిన మెలుకువలను రైతులకు వివరించారు. విత్తనశుద్ధి, మానవునిపై పురుగు మందుల విష ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అలాగే 14 వారాల పాటు ఇదే గ్రామంలో పొలంబడి శిక్షణ తరగతులు నిర్వహిస్తూ రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యమ్రంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎ.మంగరాజు, ఎస్.శ్రావణి, పి.జగ్గారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కాన్వాస్ ప్రారంభం

తొలి సంతకం చేసి స్ఫూర్తి నింపిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న హర్ ఘడ్ తిరంగా విశిష్ఠతను, ఉద్దేశాన్ని తెలుపుతూ చేపట్టబోయే కాన్వాస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా సైన్ బోర్డు పై తొలి సంతకం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, టూరిజం రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫణి, జిల్లా టూరిజం అధికారిని జ్ఞానవేణి ఇతర అధికారులు కాన్వాస్ సైన్ బోర్డ్ పై సంతకాలు చేశారు. హర్ ఘర్ తీరంగా కార్యక్రమ విశిష్ఠతను, ప్రాధాన్యతను తెలుపుతూ ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు జాతీయ పతాకంతో సెల్ఫీ తీసుకున్నారు.

జిల్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 15వ తేదీన పోలీసు పరేడ్ మైదానంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా జిల్లాలకు పతాకావిష్కరణ నిమిత్తం మంత్రులను నామినేట్ చేస్తూ రాష్ట్ర పరిపాలనా విభాగం శుక్రవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విశాఖపట్నం జిల్లాకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను నామినేట్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంటూ జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాల్సిందిగా తెలియజేసింది. ఈ క్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి సమక్షంలో విశాఖలో జిల్లా స్థాయి వేడుకలను నిర్వహించేందుకు, ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

విద్యాశాఖాధికారి 1 గాబొంజుబాబు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండల విద్యాశాఖాధికారి 1గా చీడికాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అయిన బొంజుబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయనకు మండల పక్షాన మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేషుకుమార్, మధుకృష్ణలు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ మరియు మండలశాఖ గౌరవాధ్యక్షులు అయ్యన్న, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, రమణారావు, నారాయణరావు, ధనరాజ్, ప్రసాదరావు, హరికృష్ణ, విజయకుమార్, రాంబాబు, సత్యబాబు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి చేరిన కీలక నేత కర్రి శివ

విశాలాంధ్ర - యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ సోమలింగపాలెం వార్డుకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కీలక నేత కర్రి శివ తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్రి శివ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలుపుకి కృషి చేస్తానని తెలిపారు.

రక్తదాన శిబిరానికి కలెక్టర్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర - మాడుగుల : స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాడుగులలో ఏర్పాటు చేయనున్న రక్తదాన శిబిరానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ను భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సివిఎస్ఎస్.శాస్త్రి శుక్రవారం ఆహ్వానించారు. గత 12 సంవత్సరాలు కాలంగా గ్రామీణ ప్రాంతంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్త అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. యువకులు అధిక సంఖ్యలో రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని కాపాడాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : రైతులు అందరూ ఈ పంట నమోదు చేసుకోవాలి- వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్దండ పురం రైతు భరోసా కేంద్రంలో రైతు సేవా సిబ్బందికి ఈ పంట నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ పంట వలన అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, పీఎం కిషాన్ ,పంట రుణాలు ,పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్సు సబ్సిడీ పై విత్తనాలు ఎరువులు వంటివి రావాలి అంటే కచ్చితం గా ఈ పంట నమోదు తప్పకుండా చేసుకోవాలి. కావున రైతులు అందరూ పంట నమోదు చేసుకొవాలి. అదే విధంగా క్షేత్ర పర్యటనలో వరి పంట లో వచ్చే కలుపు యాజమాన్యం వివరించడం జరిగింది.కలుపు నివారణకు విత్తిన ఒకటి రెండు రోజులకు కలుపు నివారణకు పెండి మిథాలిన్ మందును 1.0 లీటరు మందును ఎకరానికి 200 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి . 15 నుంచి 20 రోజులు మధ్యలో ఉ దుపైన పొలాలను బిస్ పెయిర్ బ్లాక్ సోడియం (నామిని గోల్డ్) అను కలుపు మందును 100 మి.లి ఎత్తిన 20 రోజులకు వాడినచో వెడల్పు గడ్డి జాతికి సంబంధించిన కలుపును అరికట్టవచ్చు ఈ పర్యటనలో వివిధ గ్రామాలకు చెందిన రైతు సేవా కేంద్ర సహాయకులు ఏఈఓ . సత్యన్నారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలి: తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్

విశాలాంధ్ర - పాయకరావుపేట : కులాల మధ్య చిచ్చు పెట్టే విధానం మానుకోవాలని తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మత్స్యకారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పాల్మాన్ పేట పరిధిలో హేచరీల ఏజెంట్ల విషయమై జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు తనపై, తెలుగుదేశం పార్టీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అప్పలరాజు ప్రవర్తన గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉందని విమర్శించారు. గతంలో హేచరీలలో తమ పార్టీకి చెందిన వారిని తొలగించి, గత ప్రభుత్వ సానుభూతిపరులను నియమించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో నష్టపోయిన వారికి హేచరీల్లో ఏజెంట్లుగా నియమించాలని హేచరీల యాజమాన్యాన్ని కోరామే తప్ప ఎవరిని బెదిరించలేదన్నారు. తనపై చేసిన వ్యక్తిగత ఆరోపణలకు పరువు నష్టం దావా వేస్తానని, పోలీస్ స్టేషన్లో కేసు పెడతానని బొంది కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చొక్కా శ్రీను, వంకా శివకుమార్, మోసా సతీష్, మోసా సత్యనారాయణ, చవ్వాకుల వరహాలు, యజ్జల మహేష్, గోసాల కృష్ణ, పారా గాలి బాబు, సిరిపిన సత్యనారాయణ, వంకా హరి తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : బస్సు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్ర గాయాలు పాలైన కార్మికుల కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించిన మాట్లాడుతూ ఎస్ రాయవరం నుండి లారస్ 4, బి షిఫ్ట్ విధులకు హాజరవుతున్న కంఫర్ట్ ట్రావెల్ బస్సు ఎస్ఈజెడ్ కాలనీ వద్ద ప్రమాదానికి గురై ఒకరు మృతి చెందారు, మరో 12 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు మృతి చెందిన కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించి వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలన్నారు . ప్రమాదాలు నివారించడంలో ట్రావెల్ యాజమాన్యాలు నిర్లక్ష్యం వహించడం వలన ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు తగిన శిక్షణ ఇచ్చి పరిశ్రమ యాజమాన్యాలు కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నక్కపల్లి తహశీల్దారుగా అంబేద్కర్

విశాలాంధ్ర - నక్కపల్లి : నక్కపల్లి తాసిల్దార్ గా అంబేద్కర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తూ ఎన్నికల నేపథ్యంలో బదిలీపై శ్రీకాకుళం జిల్లా బూర్జు మండలానికి బదిలీపై వెళ్లారు ఎన్నికల అనంతరం తిరిగి మళ్లీ అంబేద్కర్ ను ఇక్కడకు నియమించారు. ఆ మేరకు ఇప్పటివరకు ఇన్చార్జిగా ఉన్న సత్యనారాయణ నుంచి అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు అంబేద్కర్ ను మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో ఉప తాసిల్దార్ బివిఎస్ సత్యనారాయణ, రిసర్వే డిటి ఈశ్వరరావు, ఎలక్షన్ డిటి చైనులు, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ ,సందీప్, కంప్యూటర్ సెక్షన్ శ్రీను తదితరులు కలిసిన వారిలో ఉన్నారు .రెవెన్యూపరమైన సమస్యల విషయంలో ప్రజలకు మేలు కలిగేటట్లు సహకరించాలని కోరారు. ఆయనతో పాటు వేంపాడు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావులు కలసిన వారిలో ఉన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల సమ స్యలపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శుక్రవారం యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలలో సమస్యలపై ఆయా శాఖలకు సిఫార్సు చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని పవన్ కళ్యాణ్ కోరినట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు

మహేష్‌బాబు జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - చోడవరం : సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో చోడవరం ప్రేమ సమాజం ఆవరణ లో చోడవరం మండలం మహేష్ బాబు అభిమానులు శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. విశాఖ బ్లడ్ బ్యాంక్ వైద్యులు రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 60 మంది దాతలు రక్తం దానం చేసి మహేష్ బాబుపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్టేషన్ ఎస్సై డి.శేఖరంబాబు ప్రారంభించగా, మాజీ ఉప సర్పంచ్ మారిశెట్టి విద్యాసాగర్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్కవరపు లక్ష్మణరావు, కోడూరు నరేంద్ర, శ్రీకాంత్, ముత్యాలు, బాబు, పొట్నూరు నూకరాజు పాల్గొన్నారు.

కె.కోటపాడు తహశీల్దార్‌గా రమేష్ బాబు

విశాలాంధ్ర - కే.కోటపాడు : స్థానిక తహసీల్దారుగా రమేష్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు ఇక్కడ పనిచేసిన రమేష్ బాబును ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం బదిలీ చేశారు. ఎన్నికలు ముగియడంతో జిల్లాలో అనేక మండలాల్లో కలెక్టర్ తిరిగి పాతవారినే నియమించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమైన ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలి అన్నారు

పారిశుద్ధ్యం, వ్యాధులపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో వివిధ పంచాయతీల్లో పారిశుధ్యం మరియు సీజనల్గా వచ్చే వ్యాధులపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు జోగంపేట. ఏఎల్ పురం పంచాయతీలో జరిగిన ర్యాలీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఈవో పీఆర్డి జి.రమణి మాట్లాడుతూ సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకొని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు దోమ లు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని అలాంటప్పుడు ఎటువంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉండదని ఆమె తెలియజేశారు. ఈ ర్యాలీలో పంచాయతీల కార్యదర్శిలు రఘురాం, శ్రీను, సిహెచ్ఓ రాయమని సచివాలయ సిబ్బంది మండల కోఆర్డినేటర్ పి.మాధవ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు సత్యనారాయణ ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై మహిళలకు అవగాహన

విశాలాంధ్ర - మునగపాక : మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో కూరగాయల పంట సాగుపై రిలయన్స్ ఫౌండేషన్, బి.సి.టీ కృషి విజ్ఞాన కేంద్రం వారు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మహిళ రైతులకు ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త దివ్య మాట్లాడుతూ కూరగాయలు ఏ విధంగా పండించాలి వాటికి యాజమాన్యం ఏవిధంగా చేపట్టాలి అనే విషయాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న మహిళలు చాలా మేరకు రక్తహీనతతో బాధపడుతూ ఉంటారని అలాంటివారు. చిరుధాన్యలు ఆహారంగా తీసుకోవడం వలన శరీరానికి కావాల్సిన పోషకాలు అందడమే కాకుండా జీవన శైలి వ్యాధులు రాకుండా అరికడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు , రామచంద్రరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

విశాలంధ్ర - అచ్యుతాపురం : సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అనకాపల్లి అసిస్టెంట్ మలేరియా అధికారి పిజేఎమ్ ఆర్పి నాయుడు అన్నారు. శుక్రవారం హరిపాలెం ఆరోగ్య కేంద్రం పరిధిలో కొండకర్ల - అందలాపల్లి గ్రామంలో మలేరియా, డెంగీ, చికున్ గునియా, ఫైలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు . దోమ పుట్టకూడదు, దోమకుట్ట కూడదు అని, దోమతెరలు వాడాలని, ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలని, టైర్లు, రబ్బురోళ్ళు, ఖాళీ కొబ్బరి బొండాలు చుట్టు ప్రక్కల లేకుండా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు . కలుషిత ఆహారం, కలుషిత త్రాగునీటి వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తితే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యసేవలు పొందాలన్నారు. అంతకుముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ ను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉమా మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, వైద్య సిబ్బంది రమ్య, లక్ష్మి, రమణ, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
అనకాపల్లి జిల్లాలో ఈ కింది కేంద్రాల్లో పని చేయుటకు కనీస విద్యార్హత ఇంటర్, ఆపైన చదివి జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి తెలుగు భాషలో స్పష్టంగా రాయడం, చదవడం వచ్చి ఉండాలి.
తేది: 18-8-2024వ తేదీన ఉదయం 10 నుంచి 11 గంటల వరకు అనకాపల్లి విశాలాంధ్ర కార్యాలయంలో అర్హత రాత పరీక్ష నిర్వహించబడును. ఆసక్తి ఉన్న వారు 18వ తేదీ ఉదయం 9.30 గంటల్లోగా వాట్సాప్‌లో గాని నేరుగా గాని తమ పేర్లు నమోదు చేసుకోగలరు. అదేరోజు మధ్యాహ్నం 2 గం.ల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించబడును.
ఖాళీలు: అనకాపల్లి టౌన్, అనకాపల్లి కలెక్టరేట్, చోడవరం రూరల్, రోలుగుంట, బుచ్చయ్యపేట, నర్సీపట్నం రూరల్, నాతవరం, సబ్బవరం కేంద్రాల్లో పని చేయాలి.
సంప్రదించాల్సిన చిరునామా:
కొండలరావు, విశాలాంధ్ర బ్యూరో చీఫ్
విశాలాంధ్ర కార్యాలయం, దుర్గా లాడ్జి వీధి, నర్సింగరావుపేట, రామచంద్ర థియేటర్ వెనుక, అనకాపల్లి.
సెల్: 9291900805, 9573385159.